కుప్పంలోని ప్రసన్న తిరుపతి గంగమ్మకు శ్రీవారి సారె

- వార్త మెయిన్‌లో

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 22, మే 2025 | 8 పేజీలు

అక్రమ బంకులను తొలగించే ధైర్యం కమిషనర్‌కు ఉందా ?

సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి

విశాలాంధ్ర-తిరుపతి: నిరుపేదలైనా వీధి వ్యాపారులపై కార్పొరేషన్ అధికారులు తమ ప్రతాపం చూపించడం సరైనది కాదని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి ఆవేదన వ్యక్తం చేశారు. చిరు వ్యాపారం చేసుకునే వారి పొట్టకొట్టడం కాదు కార్పొరేషన్ పరిధిలో అక్రమ బంకులను తొలగించే దమ్ము ధైర్యం కమిషనర్ కి ఉందా అని ప్రశ్నించారు. బొంతాలమ్మ గుడి వద్ద అక్రమ తొలగింపు, ఏఐటీయూసీ నాయకుల పట్ల టౌన్ ప్లానింగ్ అధికారుల మొండి వైఖరికి నిరసనగా బుధవారం ఉదయం 10 గంటలకు స్థానిక కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కేతాని రాధాకృష్ణ పాల్గొన్నారు. మంగళవారం ఉదయం తిరుపతి నగరంలోని బొంతాలమ్మగుడికి ఇరువైపులా ఫుట్పాత్పై చిన్న చిన్న దుకాణాలను నిర్వహించే వారిపై ఇష్టారాజ్యంగా జులుం ప్రదర్శించారని, వారికి ప్రత్యామ్నాయ స్థలం చూపించకుండా జేసీబీలతో షాపులను తొలగించడం సరైన పద్ధతి కాదన్నారు. బాధితులు కాళ్లావేళ్లా పడినా ఏమాత్రం పట్టించుకోకుండా పోలీసుల సాయంతో వీధి వ్యాపారస్తులను భయభ్రాంతులకు గురి చేశారన్నారు. ఈ అక్రమ -2లో

రహదారి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టండి

అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ -8లో

అక్రమ బంకులను తొలగించే ధైర్యం కమిషనర్‌కు ఉందా?

(మొదటి పేజీ తరువాయి) తొలగింపును అడ్డుకున్న ఏఐటీయుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ ను అక్రమంగా అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. తిరుపతి నగరంలో కూటమి ప్రభుత్వం నాయకులు విచ్చల విడిగా వీధి వ్యాపారుల నుండి లక్షలాది రూపాయలు వసూళ్లు చేస్తుంటే నిఘా వ్యవస్థ, పోలీస్ వ్యవస్థ, కార్పొరేషన్ అధికారులు గుర్రాలకు పళ్ళు తోముతున్నార అని ఏద్దేవా చేశారు. నగరంలో జనసేన నాయకులు దందాలు విపరీతంగా పెరిగిపోతున్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే తెలిసి తెలియనట్లు ఉన్నారు అని అంటే ఇవన్నీ ఆయన కనుసైగల్లోనే జరుగుతున్నట్లుగా భావించాలి. టౌన్ ప్లానింగ్ అధికారులు బాలాజీ, మూర్తి ల సహకారంతో వీధి వ్యాపారులను ఒక ప్రాంతంలో ఖాళీ చేయించి అదే ప్రాంతంలో జనసేన నాయకుల ఆధ్వర్యంలో షాపులు పెట్టించి వారి నుండి లక్షలాది రూపాయలు వసూలు చేయడం ఎంతవరకు సబమని అన్నారు. శ్రీనివాసం, విష్ణు నివాసం, రైల్వే స్టేషన్ ఏరియా, ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాలలో వీధి వ్యాపారుల నుండి లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ వ్యాపారులను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఘనత జనసేన పార్టీదేనని అన్నారు. కార్పొరేషన్ పరిధిలో కూటమి ప్రభుత్వ నాయకులకు ఒకలాగా, ప్రజలకు ఇంకొకలాగా సహాయ సహకారాలు అందిస్తున్న స్థానిక కార్పొరేషన్ కమిషనర్ వైఖరి మారాలని లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఎర్రజెండా నాయకత్వన్న అన్ని సంఘాలను కలుపుకొని కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించి అధికారులకు బుద్ధి వచ్చేలా చర్యలు తప్పవని హెచ్చరించారు. వీధి వ్యాపారుల పట్ల అధికారుల నిర్లక్ష్యం మొండి వైఖరిగా ఈరోజు జరిగినటువంటి ధర్నాకు సిపిఎం నాయకులు సుబ్రహ్మణ్యం, బుజ్జి, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వేణు గోపాల్ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్ష కార్యదర్శులు కేవై.రాజా, ఎమ్‌డి.రవి, వీధి వ్యాపారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్, వై.యస్.మణి, ఎన్.శివ, వెంకటేష్, సురేష్, మహేంద్ర, రైల్వే బాల, ప్రమీల, శ్రీనివాసులు, బాలాజీ, సుధాకర్, రమేష్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

దివాకరుని పట్టాభిషేకానికి తరలిన జనం

విశాలాంధ్ర - తిరుచానూరు: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాలర్స్ గ్రూప్ అధినేత డాలర్స్ దివాకర్ రెడ్డి తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (తుడా) చైర్మెన్ గా పట్టాభిషేకం సందర్భంగా తిరుచానూరు పంచాయతీ, దామినీడు నుంచి తిరుచానూరు గ్రామ కమిటీ ఐ టీడీపీ అధ్యక్షుడు, రమేష్ ఆధ్వర్యంలో జనం వేలాదిగా వాహనాలలో తరలి వెళ్ళారు. యువత కేరింతలతో బైక్ ర్యాలీ నిర్వహించి తుడా చైర్మన్ దివాకర్ రెడ్డికి జేజేలు పలకరు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మనసున్న నేత, సేవ మూర్తి డాలర్స్ దివాకర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. దివాకర్ రెడ్డి అంటే అభివృద్ధి, అభివృద్ధి అంటే దివాకర్ రెడ్డి అని, దివాకర్ రెడ్డి తుడా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తారని భావించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ లు తుడా చైర్మన్ గా దివాకర్ రెడ్డిని నియమించడం జరిగిందని ఆయన ఆధ్వర్యంలో తుడా అభివృద్ధి మరింత ముందుకు వెళ్తుందని ఆశాభవం వ్యక్తం చేశారు, తెలుగుదేశం పార్టీలో నూతన ఉత్సాహం నెలకొందని, పసుపు సైనికుల పండుగగా దివాకర్ రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవం జరిగినదని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి, ప్రతి నాయకులకు, కార్యకర్తలకు ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

పట్టాదారు పాస్‌పుస్తకం మంజూరు చేయాలని వినతి

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల మండలం, 190 రామాపురం దళితవాడలో నివసిస్తున్న కమలమ్మకు, ఆమెకు రావలసిన భూమికి పట్టాదారు పాస్‌పుస్తకం మంజూరు చేయాలని డి.హెచ్.పి.ఎస్ (అంధ్రప్రదేశ్ దళిత హక్కుల పోరాట సమితి) ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ జయంతికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డి.హెచ్.పి.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.నాగరాజు మాట్లాడుతూ, లేట్ జయమ్మకు చెందిన 180 రామాపురం రెవెన్యూ లెక్క, దాఖలా సర్వే నంబర్ 303/2 లో ఉన్న మొత్తం 5 ఎకరాల్లో కమలమ్మకు రావలసిన 2 ఎకరాల 50 సెంట్లకు గత 10 సంవత్సరాలుగా రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నప్పటికీ ఇప్పటివరకు అధికారులు స్పందించకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఇటీవల నియమితులైన తహసిల్దార్ జయంతి ఈ విషయంపై స్పందించి, చట్టప్రకారం కమలమ్మకు భూమిపై హక్కు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి.హెచ్.పి.ఎస్ సభ్యుడు ఆబెల్ పాల్గొన్నారు.

చంద్రగిరికి ఇదేమి కర్మ

- అధికారులు లేక, ప్రజా సమస్యల పరిష్కారం కాక, ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు
- ఉత్తర్వులు కోసం కళ్ళు కాచేలా ఎదురుచూస్తున్న నాయకులు..

విశాలాంధ్ర-చంద్రగిరి: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత మండలానికి ఇదేమి కర్మ దాపరించిందంటూ ప్రజలు నానా అగసాట్లు పడుతున్నారు. మేజర్ గ్రామ పంచాయతీ అయినా చంద్రగిరికి ఈవో, మండల అభివృద్ధి అధికారి, ఉన్న తాసిల్దార్ సెలవులో వెళ్ళటం, పోలీస్ స్టేషన్లో చాలీచాలని సిబ్బంది, ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్సీ సౌకర్యం ఉన్నా పోస్టుమార్టం చేయడానికి అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ సిబ్బంది లేకపోవడం, మొక్కుబడిగా విధులకు హాజరవుతున్న శ్రీ మూలాస్థాన ఎల్లమ్మ ఈవో వెరసి చంద్రగిరి మండల ప్రజలకు ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకుపోయి కుర్రో మంటూ మదన పడటం తప్ప ఏమి చేయలేని పరిస్థితి. సమస్య తీవ్రమై ఇదంతా కాదు శాసనసభ్యులు వద్దకే వెళ్లి విన్నవించుకుందామని శాసనసభ్యులు పులివర్తి నానికి విన్నవించినా పరిష్కారం కావడం లేదని చాలామంది ప్రత్యేకించి ఆయన సామాజిక వర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు వాపోతుండటం దురదృష్టకరం. ఎమ్మెల్యే కి మండల అధికారులు పై పట్టులేదనే దురభిప్రాయం ప్రజల్లో నెలకొంది. ఓ శాఖకు చెందిన సమస్య పరిష్కారం కోసం ఎంఎల్ఏ వద్దకు వెళితే మీరు వెళ్ళండి నేను అధికారికి చెబుతాను.. ఇదీ సమాధానం తీరా చెప్పేది లేదు సమస్య పరిష్కారం అయ్యేది లేదంటున్నారు. ఎమ్మెల్యేగా ఏ అధికారిని తన పరిధికి మించి చేయమని ముఖ్యంగా పులివర్తి నాని అలా ఆదేశించక పోయినా అధికారి తన పరిధిలోని సమస్యను పరిష్కరించే అవకాశం ఉన్నప్పటికీ ఎమ్మెల్యే నుండి ఆదేశాలు వెళ్లటం లేదనేది నగ్న సత్యమని ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఉత్తర్వులు కోసం కళ్ళు కాచేలా ఎదురుచూస్తున్న నాయకులు..

తెలుగుదేశం పార్టీలో ఆది నుండి నామినేటెడ్ పదవులు ఆలస్యం చేస్తున్నారని అపవాదు ఉంది. ఈ పర్యాయం పార్టీ అధినేత గత తరహాలో కాదు నేను పార్టీ కోసం కష్టపడిన నాయకులకు సముచితిస్థానం కల్పిస్తానని పేర్కొన్నప్పటికీ క్షేత్రస్థాయిలో అలా జరగకపోవడంతో ద్వితీయ శ్రేణి నాయకులు కార్యకర్తలు నిరుత్సాహంతో కొట్టి మిట్టాడుతున్నారు. పదవులు కేటాయించినప్పటికీ ఇప్పటివరకు వారికి ఉత్తర్వులు రాక ప్రమాణస్వీకారం చేయక ఎదురుచూపులు చూస్తున్నారు. శ్రీమూలస్థాన ఎల్లమ్మ ఆలయ కమిటీ, నరసింగాపురం సహకార సంఘం కమిటీ, ఏఎంసీ చైర్మన్, డి సి ఎం ఎస్ చైర్మన్ పదవులకు నాయకులను ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు వారికి ఎలాంటి అధికారిక ఉత్తర్వులు అందలేదు. 30 సంవత్సరాలుగా చంద్రగిరి నియోజకవర్గానికి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే లేకపోవడంతో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గతంలో జరిగిన ఎన్నికలలో కసితో వారంతా ఈ పర్యాయం ఎలాగైనా ఇక్కడ నుండి శాసనసభ్యులును గెలిపించుకోవాలని పట్టుదలతో గెలిపించుకోవడం రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడంతో వారి ఆనందానికి అంతో లేకుండా పోయింది. ఎన్నో ఆశలు పెట్టుకున్న పార్టీ శ్రేణులుకు పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కాలమైనప్పటికీ మాకు ఎలాంటి న్యాయం జరగకపోవడంతో వారి బాధ వర్ణనాతీతమంటున్నారు. ఇదంతా ఒక ఎత్తు అయితే ఎమ్మెల్యే నాని తమను గుర్తించకపోతారా అంటూ ఆయన మీద గంపడు ఆశలు పెట్టుకొని ఆయనను అనుచరిస్తున్న నాయకులు చాలామంది ఉన్నారు. ఈ పరిస్థితులు ఒక్కచందరగిరి మండలంలోనే కాక నియోజకవర్గంలోని అన్ని మండలాలలో నెలకొని ఉన్నట్లు సమాచారం. శాసనసభ్యులు పులివర్తి నాని వీటిని గుర్తించి ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల మనోభావాలను తెలుసుకొని వారికి దగ్గరగా పాలన అందించేటట్లు చూడగలిగితే పార్టీకి ఎంతో మేలు చేసిన వారు అవుతార నేది రాజకీయ విశ్లేషకులు సమాచారం.

గూడూరు ఐ.టి.ఐ.లో ప్రాంగణ ఎంపికలు

విశాలాంధ్ర-గూడూరు: గూడూరురెండో పట్టణ పరిధిలోని తిలక్ నగర్ ప్రాంతంలో ఉన్న ఐటిఐ కళాశాలలో ఉపాధి కల్పన, శిక్షణ శాఖ డైరెక్ట్ ఆదేశాల మేరకు ప్రాంగణ ఎంపికలు జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లాలోని గూడూరు, వెంకటగిరి, చిట్టేడు, వాకాడుల్లో ఉన్న ఐటిఐ కళాశాల విద్యార్దులు హాజరయ్యారు. గూడూరులోని నెల్ క్యాస్ట్, అరబిందో ఫార్మా కంపెనీ, కైసర్ ప్రొడక్ట్స్ తదితర కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్దులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. అర్హులైన వారికి ఉద్యోగావకాశాలు కల్పించారు. ఈ సందర్భంగా ఐటిఐ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ నాగరాజు తదితరులు మాట్లాడుతూ.. వివిధ కంపెనీల్లో 180 మంది విద్యార్దులకు ఉద్యోగావకాశాలు లభించాయని తెలిపారు.

IN THE COURT OF THE CIVIL JUDGE
(SENIOR DIVISION) :: PUTTUR
E.P.No: 3/2024 O.S.No: 159/2017

BETWEEN:- Nandiboyana Chiranjeevi
...Decree holder
AND:- G.Shyamala
...Judgment debtor

NOTICE TO JUDGMENT DEBTOR

G.Shyamala, W/o G.K.R.Naidu, residing at Aaretamma Colony, K.N.Road, Puttur Town, Tirupathi District, A.P.

The D.Hr filed E.P against you for sale of E.P schedule mentioned property. The above case posted for your appearance before Hon'ble Civil Judge (Senior Division) Court, Puttur, Tirupathi District on: 24.06.2025 in person or through your advocate at about 10:30 AM and file your objections if any otherwise the matter will be decided Ex-Party.

Date of hearing: 24.06.2025.

B.Raveendra, B.Sc., B.L.,
U.S.Rayudu, M.Sc., B.L.,
P.G.Venkatesh, B.Sc., B.L.,
Advocates/Puttur.

IN THE COURT OF THE CIVIL JUDGE
(SENIOR DIVISION) :: PUTTUR
E.P.No: 4/2025 O.S.No: 9/2016

BETWEEN:- R.Bhaskar Naidu
...Decree holder
AND:- D.Kuppamma & others
...Judgment debtor

NOTICE TO 8th JUDGMENT DEBTOR

P.Naveen S/o Late P.Lokanadham Naidu, residing at S.R.R. Kandriga Village & Post, Palasamudram Mandal, Chittoor District, A.P.

The D.Hr filed E.P against you for contempt E.P for violation of permanent injunction orders. The above case posted for your appearance before Hon'ble Civil Judge (Senior Division) Court, Puttur, Tirupathi District on:16.06.2025 in person or through your advocate at about 10:30 AM and file your objections if any otherwise the matter will be decided Ex-Party.

Date of hearing: 16.06.2025.

B.Raveendra, B.Sc., B.L.,
U.S.Rayudu, M.Sc., B.L.,
P.G.Venkatesh, B.Sc., B.L.,
Advocates/Puttur.

సచివాలయ ఉద్యోగుల హేతుబద్ధీకరణ ప్రక్రియపై ఆందోళన

విశాలాంధ్ర-తిరుపతి: ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల హేతుబద్ధీకరణ ప్రక్రియ సచివాలయ ఉద్యోగులను అయోమయంలోకి నెట్టివేస్తోంది. ఈ ప్రక్రియ సదుద్దేశంతో చేపట్టినప్పటికీ, అమలు విధానంలో సహేతుకత లోపించడం వల్ల ఉద్యోగులు అధిక పని ఒత్తిడి, మానసిక క్షోభకు గురవుతున్నారని ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థ జిల్లా అధ్యక్షులు బి. విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఇందుకు సంబంధించి ఒక ప్రకటన విడుదల చేశారు.

సచివాలయాల విలీనంపై ఆందోళన

ఈ హేతుబద్ధీకరణ ప్రక్రియలో జనాభా ఆధారంగా సచివాలయాలను ఎ, బి, సి కేటగిరీలుగా విభజించారు. అయితే, 3,501 కంటే ఎక్కువ జనాభా ఉన్న కేటగిరి సి సచివాలయాలను మరో సచివాలయంతో విలీనం చేయకుండా సింగిల్ క్లస్టర్‌గా పరిగణించాలని విజయ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ విలీన ప్రక్రియ వల్ల సేవల సామర్థ్యం తగ్గే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ఉద్యోగుల భవిష్యత్తుపై స్పష్టత డిమాండ్

ఈ ప్రక్రియ ద్వారా దాదాపు 19,000 మంది సచివాలయ ఉద్యోగులు మిగులుగా మారే అవకాశం ఉందని, వారి భవిష్యత్తుపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని బి. విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. అదే విధంగా, కొన్ని విభాగాల్లో సుమారు 6,500 మంది ఉద్యోగుల కొరత ఏర్పడే అవకాశం ఉందని, ఈ కొరతను ఎలా పూరించాలనే దానిపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఆయన కోరారు.

టిటిడి, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-తిరుపతి: టిటిడి, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మే 22వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 160 దేవాలయాల్లో శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు జరుగనున్నాయి. ఏపీలోని 79, తెలంగాణలోని 81 దేవాలయాలలో శ్రీ హనుమాన్ జయంతి వేడుకల్లో భాగంగా స్వామి వారికి అభిషేకము, ఆకుపూజ , భజనలు, ఆధ్యాత్మిక ప్రసంగాలు జరుగనున్నాయి. సదరు ఆలయాలలో " మనగుడి" కార్యక్రమంలో భాగంగా శ్రీ హనుమాన్ జయంతి వేడుకలను నిర్వహిస్తారు. "మన గుడి" కార్యక్రమంలో భాగంగా హిందూ ధర్మ ప్రచార పరిషత్ విశేష పర్వ రోజులలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇటీవల ఏప్రిల్ 6వ తేదీన శ్రీరామ నవమి పండుగ సందర్భంగా దళిత, గిరిజన, మత్స్యకార ప్రాంతాల్లో నిర్మించిన 315 భజన మందిరాలలో మన గుడి కార్యక్రమాన్ని నిర్వహించిన విషయం విదితమే.

పేరూరులో అభివృద్ధి పనులకు శ్రీకారం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం పేరూరు గ్రామంలో మండల పరిషత్ 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులతో రూ.10లక్షల అంచనా వ్యయంతో అభివృద్ధి పనులకు బుధవారం శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దామినేటి కేశవులు, ఎంపీపీ మూలం చంద్ర మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ విడుదల మాధవ్ రెడ్డి, జెడ్పీటీసీ రత్నమ్మ, ఎంపీడీఓ కె.రామచంద్ర, ఏఈ, పంచాయితీ కార్యదర్శి పాల్గొన్నారు. గ్రామంలోని రాములవారి గుడి నుండి గుణవతి ఇంది వరకు మురుగునీటి కాలువ నిర్మాణానికి రూ.1.85 లక్షల అంచనా వ్యయంతో పనులు ప్రారంభించారు. మునస్వామి ఇంటి నుండి షాపింగ్ కాంప్లెక్స్ వరకు కాలువపై కవర్ స్లాబ్ నిర్మాణానికి రూ.3.40 లక్షలు మంజూరు అయ్యాయి గ్రామ ప్రజలకు తాగునీటి సౌకర్యం అందించేందుకు 2000 లీటర్ల సామర్థ్యం గల ఆర్.ఓ ప్లాంట్ నిర్మాణానికి రూ.4.60 లక్షలు ఖర్చుచేస్తున్నారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే గ్రామస్తులకు మెరుగైన మురుగునీటి నిర్వహణ,హైజీనిక్ సదుపాయాలు, సురక్షితమైన తాగునీటి సరఫరా లభిస్తుందని అధికారులు తెలిపారు. ఈ పనులు వెంటనే ప్రారంభమవుతాయని,నిర్ణీత సమయంలో పూర్తి చేయబడతాయని వారు హామీ ఇచ్చారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయ్యేవరకు గ్రామస్థులు తాత్కాలిక అసౌకర్యాలకు సహనం వహించాలని అధికారులు కోరారు.

దళిత విద్యార్థిపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

అఖిల పక్షం డిమాండ్

విశాలాంధ్ర-తిరుపతి: దళిత విద్యార్థి జేమ్స్ పై అన్యాయంగా దాడి చేసి అవమానపరిచిన అగ్రకుల అహంకార రౌడీలను తక్షణమే అరెస్టు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య మాజీ విశ్రాంత ఉద్యోగులు గుర్రప్ప ఆర్పిఐ అధ్యక్షులు అంజయ్య సిపిఎం జిల్లా కార్యదర్శి పొందవలసిన నాగరాజు వివిధ ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం యశోద నగర్ లోనే సిపిఎం కార్యాలయంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో వెంకటేష్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ మానవత్వం మంట కలిసి మనుషులన్న విషయం మరిచిపోయి విద్యార్థి దశలో ఇంతటి వికృత శాస్త్రలకు పాల్పడడం అనాగరిక చర్య అన్నారు. ఒక వ్యక్తిని బంధించి చిత్రహింసలు పెట్టి మూత్రం నెత్తి మీద పోసిన తిరుపతి తిరుచానూరు పోలీసులకు అదేం పెద్ద తప్పుగా కనిపించకపోవడం అత్యంత బాధాకరం అన్నారు ప్రధాన ముద్దాయిల పేర్లు తీసేయండి అని సాక్షాత్తు ఎస్పై శ్రీదేవి కోరుకోవడం అంటే చట్టాన్ని ఏ పద్ధతులలో రక్షిస్తున్నారో ఈ సంఘటన బట్టి అర్థమవుతుందన్నారు ఒక దళితుడిని చితకబాది హత్య ప్రయత్నం చేయాలనుకునే అవమానపరిచిన సంఘటనను ఎస్సీ ఎస్టీ అక్ట్ చట్టం సెక్షన్ పెట్టకుండా హత్య నేరం మోపకుండా ముద్దాయిలకు పోలీసులు వత్తాసు పలుకుతూ వదిలేస్తే వాళ్లు మరింత నరహంతకులుగా మారే ప్రమాదం ఉంటుందని వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని అప్పుడే ప్రజాస్వామ్యానికి రాజ్యాంగానికి విలువలు ఉంటాయని ఆయన తెలిపారు జేమ్స్ పై దాడి చేసిన దాడికి సహకరించిన హోటల్ పై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు తిరుపతి పవిత్ర పుణ్యక్షేత్రం అని చెప్పుకునే కేంద్రంలో ఇలాంటి అవమా అమానివియ సంఘటన జరగడం దురదృష్టమని కానీ వైసీపీ ప్రతిపక్షంలో ఉండి కూడా స్థానిక నాయకులెవరూ మాట్లాడకపోవడం దారుణం అన్నారు దళితులకు ఒక న్యాయం పెత్తందారులకు ఒక న్యాయం పద్ధతులలో ఇక్కడ రాజకీయ పార్టీల వ్యవహరిస్తున్నాయని అర్థమవుతుందని అన్నారు తక్షణమే జేమ్స్ కుటుంబానికి న్యాయం జరగకపోతే దశలవారి పోరాటం జరుగుతుందని అఖిలపక్షం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ సమావేశంలో దళిత నాయకులు ధన శేఖర్ ప్రసాద్ రావు హిందుస్థాన్ నాయకులు రఫీ దళిత హక్కుల పోరాట సమితి బి నాగభూషణం డప్పుసూరి శ్రీనివాసులు జయ చంద్ర సాయి లక్ష్మి హేమలత తదితరులు పాల్గొన్నారు.

అందరిని చల్లగా చూడమ్మా గంగమ్మ తల్లి

విశాలాంధ్ర-పుత్తూరు: నారాయణ వనం మండలంలోని వెంకటకృష్ణ పాల్యం నాగలేరు దళితవాడ నందు గంగమ్మ జాతర సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సత్యవేడు నియోజకవర్గ ఉమ్మడి జిల్లా క్రియాశీల కార్యదర్శి టి.రాకేష్ కిరణ్ బుధవారం ఉదయం ప్రత్యేక పూజలు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాజీ మంత్రివర్యులు ప్రస్తుతం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వైకాపా ఎంపీ మిథున్ రెడ్డి రాజకీయంగా ప్రజలకు సేవలు అందిస్తూ ఆరోగ్యవంతంగా సుఖ సంతోషాలతో ప్రజల మధ్య ఉంటూ ప్రజా ప్రతినిధులకు వైకాపా కుటుంబ సభ్యులకు అవసరమైనప్పుడు ఆదుకుంటూ అందరికీ సేవలు అందిస్తూ భవిష్యత్తు రాజకీయ పునాదుల కోసం గట్టిగా ఉండాలని నాగి లేరు గంగమ్మ దేవతను వేడుకుంటూ చల్లగా చూడాలని ముక్కు బడులు తీర్చుకున్నారు ఈ సందర్భంగా రాబోయే రోజుల్లో ప్రజలకు ఎదురయ్యే అనేక సమస్యలను తన సమస్యగా భావించి ప్రభుత్వ ఇచ్చిన హామీలను అమలుకు నేను ముందుండి పోరాడుతానని దేవునితో మొరపెట్టుకున్నాను రాష్ట్ర ప్రజలకు టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరోసారి పూర్తిస్థాయిలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బసవయ్య ఏసు గోపాల్ దొరసాని శీను రంజిత్ సతీష్ చిన్న సత్య అశోక్ బాబు మంజునాథ్ వర్మ రాజగోపాల్ శివ మహేష్ రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు

జీవ వైవిధ్యతను కాపాడుకోవడం మన భాధ్యత: ఆచార్య ఉమ

విశాలాంధ్ర-తిరుపతి: భూమిపై జీవరాసులు అన్ని సమతుల్యంగా ఉన్నప్పుడే మన మనుగడ సాధ్యం అవుతుందని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య ఉమ పిలుపు నిచ్చారు. రాష్ట్ర జీవ వైవిధ్య మండలి ఆధ్వర్యంలో జరిగిన వివిధ టి షర్ట్ ఎంపిక అయిన విజేతలకు తన ఛాంబర్ లో బహుమతులను ప్రధానం చేసారు. రాష్ట్ర సమన్వయ కర్త నీలకంత మాట్లాడుతూ జీవ వైవిధ్య మండలి మెంబెర్ సెక్రటరీ శ్రీ రామకృష్ణ ఆదేశాల మేరకు జిల్లాలో వ్యాసరచన, డ్రాయింగ్, క్విజ్ పోటీలను ఆన్లైన్ మరియు ఆఫ్ లైన్ మోడ్ లో నిర్వహించడం జరిగింది. ఇందులో మొదటి బహుమతి సాధించిన లతిక, జోష్వావి, తేజస్వినిలు విజయవాడలో మే 22వ తేదీ రాష్ట్ర స్థాయి సమావేశానికి హాజరు అవుతారు. విద్యార్థులు జీవ వైవిధ్య స్పృహను కలిగి ఉండి మెలగాలని జిల్లా సమన్వయ కర్త హరి శంకర్ పిలుపు నిచ్చారు. సమావేశం లో ప్రిన్సిపాల్ పద్మావతమ్మ, నీరజ, యువశ్రీ మురళి, శశిరేఖ, రెడ్డమ్మ, షేహేర్ భాను, ఢిల్లీకుమార్ లు పాల్గొన్నారు.

యోగా డే ని విజయవంతం చేద్దాం: ఎమ్మెల్యే ఆరణి

విశాలాంధ్ర-తిరుపతి: యోగాంధ్రా 2025 కు విస్తృత ప్రచారం కల్పించడంలో భాగంగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మల్టీపర్పస్ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో యోగా కార్యక్రమాన్ని బుధవారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. యోగా మాస్టర్లు ప్రజాప్రతినిధులు, అధికారు లతో యోగ ఆసనాలను ప్రాక్టీస్ చేయించారు. సుమారు 40 నిమిషాల పాటు యోగా ప్రాక్టీస్ జరిగింది. విశ్వమంతా యోగాతో ఆరోగ్యం నినాదంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగా దేను ని ఐదు లక్షల మందితో నిర్వహించాలని నిర్ణయించినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడి విశాఖపట్నంలో జరిగే యోగా డే లో పాల్గొంటు న్నారని ఆయన చెప్పారు. సూరత్ లో 2023లో కోటి యాభై మూడు లక్షల మందితో సామూహిక యోగా నిర్వహించి గిన్నీస్ రికార్డ్ నెలకొల్పారని ఆయన చెప్పారు. ఈ రికార్డ్ బద్దలు కొట్టేలా రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్ల మందితో సామూహిక యోగా ను నిర్వహిస్తోందని ఆయన తెలిపారు. యోగాను నిత్యం ప్రతి ఒక్కరు గంట పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. సామూహిక యోగా లో ప్రజలంతా పాల్గొని రాష్ట్ర ప్రతిష్టను ఇనుమడింప చేయాలని ఆయన కోరారు. జూన్ 1వ తేది విశాఖపట్నంలో11వ అంతర్జాతీయ యోగా డే ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం నుంచి జూన్ 21వ వరకు యోగా మాసంగా ప్రభుత్వం ప్రకటించినట్లు ఆయన చెప్పారు. యోగా ను తిరుపతి జిల్లాలో ప్రతి మూలకు తీసుకెళ్ళాలని ఆయన కోరారు. అధికారులు, ప్రజాప్రతినిధులు యోగా ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయిని ఆయన తెలిపారు. మన సంస్కృతి, సాంప్రదాయలు ప్రతిబింబించేలా యోగా ను ప్రమోట్ చేయాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. యోగాను కేవలం జూన్ 21 వ తేది మాత్రానికే పరిమితం చేయకుండా నిత్యం చేయాలని ఆయన ప్రజలను కోరారు. కాగా యోగాను ప్రతి ఒక్కరు జీవితంలో ఒకభాగం చేసుకోవాలని ఎస్పీ హర్షవర్ధన్ రాజు అన్నారు. యోగాను ప్రపంచవ్యాప్తంగా యోగాకు ఆదరణ పెరుగుతోందని ఆయన తెలిపారు. యోగాపై ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించాల్సి అవసరం ఉందని ఆయన చెప్పారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఎంతో దోహదపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ నరసింహా యాదవ్, గ్రీనరి, బ్యూటిఫికేషన్ కార్పోరేషన్ ఛైర్ పర్సన్ సుగుణమ్మ, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, బిజెపి తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జీ అజయ్ కుమార్, వైస్ ఛాన్సలర్ ఉమా, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డిఆర్ఓ, ఆర్డీఓ, మున్సి పల్ కార్పోరేషన్ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సహాయ కమిషనర్ అమరయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు టిటిటి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాలలో హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-తిరుపతి: టిటిడిలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాలలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. ఇప్పటికే ఆయా ఆలయాలలో ఏర్పాట్లు పూర్తి చేశారు. శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా ఎదురు ఆంజనేయ స్వామి ఆలయం, జీటీ ఆలయం ఎదురుగా, మఠం ఆంజనేయ స్వామి ఆలయం, గాంధీ రోడ్, అభయ ఆంజనేయ స్వామి ఆలయం, ఓల్డ్ హుజూర్ ఆఫీస్ వద్ద, శ్రీ భక్త ఆంజనేయ స్వామివారి ఆలయం, అలిపిరి శ్రీపాదాల మండపం వద్ద. కపిలతీర్థం శ్రీ కపిలేశ్వర స్వామి వారి ఆలయం పరిధిలో శ్రీ అభయ హస్త ఆంజనేయ స్వామి వారి ఆలయం, ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంకు ఎదురుగా ఉన్న శ్రీ సంజీవరాయ స్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి.

ఆర్టీసీ బస్టాండ్ తనిఖీ

విశాలాంధ్ర-నాయుడుపేట: తిరుపతి జిల్లా నాయుడుపేట ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాలను మున్సిపాలిటీ కమిషనర్ ఫజ్జుల్లులా పరిశీలించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బస్టాండ్లోని త్రాగునీరు, బాత్రూములు, బస్ టైమింగ్ అనౌన్స్మెంట్, పరిసర ప్రాంతాలు శుభ్రతపై తనిఖీ నిర్వహించామని అన్నారు. బస్టాండ్ వాతావరణం పరిశుభ్రంగా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని పారిశుద్ధ్య కార్మికులను కమిషనర్ ఆదేశించారు.

కొత్త రేషన్ కార్డులకొరకు తప్పని తిప్పలు

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం కడపనతం పంచాయతీకి చెందిన సచివాలయంలో కొత్త రేషన్ కార్డుల నమోదు ప్రక్రియలో ఇంటర్నెట్ ప్రాబ్లం వల్ల పనులు ఆలస్యం అవుతున్నట్లు పంచాయతీ సెక్రటరీ రెహనాబాను తెలియజేశారు. వచ్చిన వారి వద్ద నుండి అప్లికేషన్ల రూపంలో ఫిర్యాదులను తీసుకొని అప్లోడ్ చేస్తున్నట్లు ఆమె తెలియజేశారు. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఇది వరకే రేషన్ కార్డుల నమోదు ప్రక్రియలో ఆలస్యమైనట్లయితే ఇంకా సమయాన్ని కేటాయించడం జరుగుతుందని ప్రజలు ఎవరు కూడా అధైర్య పడవద్దని అందరికీ రేషన్ కార్డుల నమోదు కొత్త రేషన్ కార్డుల జారీ విషయంలో అర్జీలు తీసుకొని అప్లోడ్ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేయడమైనది ఈ విషయాన్ని మండల ప్రజలు తెలుసుకొని ప్రశాంతంగా రేషన్ కార్డులు నమోదు చేసుకోవాలన్నారు.

ఏలుమలై రెడ్డి దశదిన కర్మక్రియల్లో చెవిరెడ్డి లక్ష్మీ

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుచానూరు పంచాయతీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, ఎంపీటీసీ నరేష్ రెడ్డిల తండ్రి ఏలుమలై రెడ్డి ఇటీవల మరణించారు. బుధవారం తిరుచానూరులో జరిగిన దశదిన కర్మక్రియలకు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి భార్య చెవిరెడ్డి లక్ష్మీ హాజరయ్యారు. ఏలుమలైరెడ్డి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను ఓదార్చారు. అంజలి ఘటించిన వారిలో చెవిరెడ్డి లక్ష్మీతో పాటు తిరుపతి రూరల్ ఎంపీపీ మూలం చంద్రమోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ విడుదల మాదవరెడ్డిలు వున్నారు.

చంద్రబాబు ఆదేశాలే శిరోధార్యంగా అభివృద్ధికి అడుగులు

-ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ

విశాలాంధ్ర-నాయుడుపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలే శిరోధార్యంగా నియోజకవర్గ అభివృద్ధికి అడుగులు వేస్తున్నట్లు సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. బుధవారం తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని ఓ కళ్యాణ మండపంలో జరిగిన సూళ్లూరుపేట నియోజకవర్గం మినీ మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడారు. తొలుత నాయుడుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ ర్యాలీని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ స్థానిక టిడిపి నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం బైక్ ర్యాలీ గాంధీ మందిరం వద్ద నుండి బజారు వీధి, దర్గా రోడ్డు, పాత బస్టాండ్ మీదుగా శ్రీకాళహస్తి బైపాస్ రోడ్ లో ఉన్న ఓ కళ్యాణ మండపం వరకు నిర్వహించారు. అనంతరం జరిగిన మినీ మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్థాపించి అనంతకాలంలోనే అధికారాన్ని చేపట్టిన తెలుగుదేశం పార్టీ అధ్యక్ష బాధ్యతలను చేపట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ ఆశయాలను నెరవేరుస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. 2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి అరాచకాలను ఎండగడుతూ ప్రజలు తెలుగుదేశం పార్టీకి బ్రహ్మరథం పట్టారని అన్నారు. తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం కార్యకర్తలు, నాయకులు ఎనలేని కృషి చేశారని తెలిపారు.పార్టీ ప్రగతికి పనిచేసే కార్యకర్తలకు, నాయకులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు.అందరి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో 12 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు నిర్మించామని తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను తెలుసుకోవడం కోసం సూళ్లూరుపేట నియోజకవర్గం కేంద్రంలో ప్రతి శుక్రవారం ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి గూడూరు ఎమ్మెల్యేలు కురుగొండ్ల రామకృష్ణ,పాసిం సునీల్ కుమార్, టిడిపి తిరుపతి జిల్లా అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్, ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగా ప్రసాద్, మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం,మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనంబేటీ విజయభాస్కర్ రెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, నాయుడుపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పెళ్లకూరు మండల పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య, ఓజిలి మండల పార్టీ అధ్యక్షులు విజయకుమార్ నాయుడు, దొరవారి సత్రం మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు నాయుడు, సూళ్లూరుపేట పట్టణ పార్టీ అధ్యక్షులు ఆకుతోట రమేష్, తడ, సూళ్లూరుపేట మండల పార్టీ అధ్యక్షులు, టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి పసల గంగా ప్రసాద్, నాయుడుపేట పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి నానబాల సుబ్బారావు,జిల్లా కార్యదర్శులు శోభన్ నాయుడు, బిరదవాడ నారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు పెసల కిషోర్ బాబు, కరీం బాయి చెంచయ్య, పలుకూరు ముత్యాలయ్య, అవధానం సుధీర్, పొట్లపూడి రాజేష్,మైలారి రాజశేఖర్, మైలారి అశోక్, గుంటూరు లక్ష్మయ్య, జి.వి.ఆర్ నాయుడు, కాపులూరు చక్రపాణి, బల్లి ముత్యాలయ్య, మొండెం బాబు, జువ్వలపాటి మస్తాన్, మల్లాం రవికుమార్, చేవూరు చెంగయ్య,పాజర్ల లోకనాదం, పసల చంగయ్య, ఇమ్మిడి వెంకటేశ్వర్లు, చెందేటి సుజాత, హైమావతి, పలువురు టిడిపి బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జిలు, నాయకులు పాల్గొన్నారు.

గంగుడు పల్లెను సందర్శించిన టీటీడీ బోర్డు సభ్యుడు కోటేశ్వరరావు

శ్రీ వెంకటేశ్వర స్వామి సేవకు అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-చంద్రగిరి: తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) బోర్డు సభ్యుడు కోటేశ్వరరావు బుధవారం సతీసమేతంగా చంద్రగిరి మండలం గంగుడు పల్లె గ్రామాన్ని సందర్శించారు. గ్రామానికి చెందిన అప్పిరెడ్డి కుటుంబ సభ్యులు ఆహ్వానం మేరకు అతిథిగా విచ్చేసిన ఆయనకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. అప్పిరెడ్డి కుటుంబ సభ్యులు, స్నేహితులు కోటేశ్వరరావు దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ గంగుడు పల్లె లోయలు, కొండల నడుమ ప్రకృతి సౌందర్యం తో ఎంతో ఆహ్లాదకరంగా ఉంది. ఇక్కడి వాతావరణం నాకు ఎంతో ఆనందాన్నిచ్చింది మరియు అప్పిరెడ్డి కుటుంబ సభ్యుల ఆతిథ్యం మనసుని హత్తుకుంది అన్నారు. అలాగే తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారి సేవ చేసే అరుదైన అవకాశం నాకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కల్పించారు, అందుకు ఆయనకు ఎల్లప్పుడూ కృతజ్ఞుడిగా ఉంటానని టిటిడి చైర్మన్ బి.ఆర్. నాయుడు, ఇతర బోర్డు సభ్యుల సహకారంతో తిరుమల దేవస్థాన ప్రతిష్టను మరింత పెంచే విధంగా పనిచేస్తాం అని వెల్లడించారు. తదుపరి, ఆయనను చిత్తూరు జిల్లా వెదురు కుప్పం మండలం కొండారెడ్డి ఊరులోని శ్రీ కనుగొండ రాయ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు కలసి, పురాతన ఆలయ పునర్నిర్మాణానికి టీటీడీ నుంచి సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

శ్రీ విజయదుర్గా ఉప పీఠం సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని శ్రీ విజయ దుర్గా దేవి ఉపపీఠం నిర్వాహకుడు కోట సునీల్ కుమార్ రచనతో స్థానిక కళాకారులను ప్రోత్సహిస్తూ హనుమంతునిపై రూపొందించిన శోభాయాత్రలో హనుమయ్య వీడియో గీతాన్ని బుధవారం విశ్వహిందూ పరిషత్ నాయకుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నాయకుడు మురళి రెడ్డి మాట్లాడుతూ లోకకళ్యాణార్థం కోట సునీల్ కుమార్ ఉపపీఠంలో అనేక యాగాలు పూజలు నిర్వహిస్తున్నారని ఈ గ్రామంలో ఆయన ఆధ్యాత్మిక చింతనను తెలియజేసే విధంగా శోభాయాత్రలో హనుమయ్య వీడియో రూపొందించడం అభినందనీయమన్నారు. కోట సునీల్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో తాను ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించే అవకాశం కలిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోట ప్రకాశం, మనోజ్ కుమార్, మల్లికార్జున్ జనార్ధన్, శాంతి తదితరులు పాల్గొన్నారు.

టిప్పర్ బీభత్సం.. గొర్రెల మృతి

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మూగ జీవాలతో జీవనోపాధి తో జీవిస్తున్న గొర్రెల కాపరి జీవనం రోడ్డు పాలైంది. టిప్పర్ బీభత్సంతో గొర్రెలు మృతి చెందిన సంఘటన తడ శ్రీకాళహస్తి రహదారిపై చోటు చేసుకుంది. మండలంలోని కారణి మిట్ట గ్రామానికి చెందిన పిగిలాం వెంకటయ్య బుధవారం రోజువారి తన జీవాలను మేతకు అడవికి ప్రధాన రహదారిపై తీసుకు వెళ్తున్న సమయంలో శ్రీ కాళహస్తి పట్టణాన్ని సమీపాన ఉన్న తంగేళ్లపాలెం క్వారీల నుండి మెటల్ తీసుకుని టిప్పర్ తమిళనాడు రాష్ట్రం గుమ్మిడిపూడికి వెళుతున్నది. కారణి మిట్ట గ్రామ సమీప మలుపు వద్ద టిప్పర్ అతివేగంగా రావడంతో డ్రైవర్ అదుపు చేయలేక గొర్రెల మంద పైకి లారీ దూసుకెళ్లి బీభత్సం సృష్టించింది. దీంతో సుమారు 37 గొర్రెలు మృతి చెందాయి కొన్ని గొర్రెలు చల్లా చెదురయ్యాయి, పది గొర్రెలు తీవ్రమైన రక్త గాయాలతో రోడ్డుపై పడిపోయాయి, దీంతో గొర్రెల కాపరి వెంకటయ్యకు సుమారు 6 లక్షల రూపాయలు నష్టం వాటిల్లినట్లు రోదిస్తున్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటనపై రక్తం రోడ్డుపై ఉన్నదృశ్యం ప్రజలు భయాందోళనకు గురయ్యారు. రాకపోకలు కొనసాగిస్తున్న వాహనాలు స్తంభించిపోయాయి గొర్రెలను కాపాడే చర్యలు చేపట్టారు. ఎక్కడ వాహనాలు అక్కడ స్తంభించి పోవడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. జరిగిన సంఘటనపై ఎస్సై విశ్వనాథ్ నాయుడు, సీఐ తిమ్మయ్యలు హుటాహుటిన ప్రమాద స్థలానికి వెళ్లారు. పరిస్థితులను పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు టిప్పర్ డ్రైవర్ రత్నం అదుపులోకి తీసుకున్నారు.

గోవింద ధామంకు విరాళం అందజేసిన సర్పంచ్

విశాలాంధ్ర – చంద్రగిరి: నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరి పట్టణం నందు నూతనంగా నిర్మిస్తున్న గోవింద ధామంకు రెడ్డివారిపల్లి సర్పంచ్ రేవతి ప్రకాశ్ రెడ్డి రూ"1,00,116/-లు విరాళం ప్రకటిస్తూ దానికి సంబంధించిన చెక్కును ఎమ్మెల్యే పులివర్తి నాని కి అందజేసారు. గోవిందధామ నిర్మాణంలో రెడ్డివారిపల్లి పంచాయతీ నుండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని సర్పంచ్ రేవతి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. విరాళం ప్రకటించిన దాతకు ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో గోవిందధామం కమిటీ అధ్యక్షులు వీరంగారి రమేష్ రెడ్డి, డాక్టర్ వాసుతో పాటు కమిటీ సభ్యులుపాల్గొన్నారు.

నేడే పలమనేరులో 'తిరంగా ర్యాలీ'

విశాలాంధ్ర పలమనేరు : పాకిస్తాన్ ఉగ్ర మూకలపై భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ యుద్ధంలో భారత సైన్యం సాధించిన ఘన విజయాన్ని పురస్కరించుకొని, సైనికులకు నైతిక మద్దతు ప్రకటించడమే కాక, దాడుల్లో బాధితులైన సైనికులు, పౌరుల కుటుంబాలకు సంఘీభావంగా పలమనేరు లో తిరంగా ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ ర్యాలీ గురువారం ఉదయం 9.30 గంటలకు స్థానిక ఎన్జీఓ హోం నుండి ప్రారంభమవుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సమైక్యతతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి ప్రతి ఒక్కరూ తప్పకుండా పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎన్జీఓ హోం నందు నిర్వహించిన ఈ సమావేశంలో వివిధ సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీ -ఇరువురికి గాయాలు

విశాలాంధ్ర–పుత్తూరు: రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొని పాపా నాయుడు పేటకు చెందిన కృష్ణయ్య (65) తీవ్ర గాయాలయ్యాయి. తిరపతి రుయా ఆసుపత్రికి తరలించారు. పుత్తూరు మండలం పొట్టిగుట్టలు (శిరుగురాజుపాలెం) దగ్గర ఘటన జరిగింది. బుధవారం ఉదయం 11.00 గంటలకు ద్విచక్ర వాహనంపై పాపా నాయుడుపేట నుండి పుత్తూరుకి బయలుదేరారు. కృష్ణయ్య పొట్టిగుట్టలు శిరుగురాజుపాలెం వద్దకు రాగానే అదే గ్రామానికి చెందిన మరో ద్విచక్ర వాహనం రోడ్డు పైకి రాగానే రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొనడంతో ఇద్దరు రోడ్డుపై పడిపోయారు. తీవ్ర గాయాలయ్యాయి. మరిన్ని విషయాలు తెలియాల్సి ఉంది

కార్యకర్తలకు ఆర్థికసహాయం అందించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర– కార్వేటినగరం : టీడీపీ తెలుగుదేశం పార్టీ కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన ప్రభుత్వ విప్ జీడీ నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం థామస్ కార్వేటినగరం మండలం కొట్టారువేడు దళితవాడ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ వీరాభిమాని గిరిబాబు యాక్సిడెంట్లో మరణించడం జరిగింది విషయం తెలుసుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రభుత్వం ద్వారా అనేక విధాలుగా ఆదుకుంటామని, 20,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.

అభివృద్ధికి పుట్టినిల్లు తెలుగుదేశం పార్టీ....!!

జీడి నెల్లూరును పారిశ్రామిక హబ్ గా మారుస్తా

-మినీ మహానాడు లో ఎమ్మెల్యే డా. థామస్

విశాలాంధ్ర–వెదురుకుప్పం: బడుగుబలహీన వర్గాల శ్రేయస్సు, అభివృద్ధి కి పుట్టినిల్లు తెలుగుదేశం పార్టీ అని ప్రభుత్వ విప్,జీడి నెల్లూరు ఎమ్మెల్యే డా థామస్ అన్నారు. బుధవారం శ్రీరంగరాజపురం లో ఓ ప్రయివేటు కళ్యాణ మండపం లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ మినీ మహానాడు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి అంటే తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుర్తు వస్తారని అన్నారు. ఈ పార్టీ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కే పెద్దపీట వేస్తుందని అన్నారు. ఉమ్మడి జిల్లాలో 14 నియోజకవర్గాల్లో లేని అభిమానం తమకే ఉందన్నారు. కుప్పం తర్వాత 93 కోట్లతో అభివృద్ధి పనులు జీడినెల్లూరు నియోజకవర్గంలో నే జరిగాయని అన్నారు. ఈ నియోజకవర్గంలో దళితవాడకు ముఖ్యమంత్రి ని తీసుకొచ్చిన చరిత్ర తమకే దక్కిందన్నారు. మొదటిసారిగా తుచ్చురు హైవే వద్ద 2000 ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయడానికి చర్యలు చేపడుతున్నామని అన్నారు. పాలసముద్రం లో గురుకుల పాఠశాల, శ్రీరంగరాజపురం లో డిగ్రీ కళాశాల, ఫైర్ స్టేషన్, ప్రతిపాదనలు పంపామన్నారు. జీడి నెల్లూరు లో ఆర్టీసీ బస్టాండ్, యువత కల సకారానికి స్మాల్ ఇండస్ట్రీ తీసుకొస్తామన్నారు. కార్వేటినగరం లో 100 పడకల ఆసుపత్రి, అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. దీంతో పాటు మామిడి రైతుల గిట్టుబాటు ధరలు, చెరకు పంట అభివృద్ధి తదితర రైతు సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఇప్పటివరకు 32 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందించామని మరో 30 వరకు రావాల్సి ఉన్నాయన్నారు. అభివృద్ధి అంటే చేసి చూపిస్తానని అన్నారు. ఈనెల 27,28,29 వ తేదీల్లో కడప లో జరిగే మహానాడు కార్యక్రమానికి టిడిపి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి భీమినేని చిట్టిబాబు నాయుడు, నియోజకవర్గంలో ని మండల అధ్యక్షులు లోకనాథ రెడ్డి, రుద్రయ్య నాయుడు, జయ శంకర్ నాయుడు, స్వామిదాస్, చెంగల్రాయ యాదవ్, రాజేంద్ర, నేతలు రవి యాదవ్, గుండయ్య, గురుసాల కిషన్ చంద్, మునిచంద్రా రెడ్డి, మోహన్ మురళి, చెంగల్రాయ రెడ్డి, బీగాల రమేష్, మోహన్ యాదవ్, యుగుందర్, మోహన్ రెడ్డి, తదితర రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి తెలుగుతమ్ముళ్లు పాల్గొన్నారు.

గంగ జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర–పలమనేరు: రూరల్ మండలం బేరుపల్లి గ్రామంలో జరుగుతున్న గంగ జాతర మహోత్సవం కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో వెలసిన గంగమ్మ కు తమ అనుచరులతో కలిసి దర్శించుకున్నారు. ఆయన వెంట రూరల్ మండల పార్టీ నాయకులు, టీ.వడ్డూర్ గ్రామ పంచాయతీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రేషన్ వాహనాల రద్దుపై హర్షం: రాయపాటి

విశాలాంధ్ర–మనుబోలు: రాష్ట్రంలో రేషన్ వాహనాల రద్దు పై మండల కేంద్రమైన మనుబోలు రాష్ట్ర రైతు నాయకుడు రాయపాటి కిరణ్ హర్షనీయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుందని ప్రశంసించారు. ఇకపై రేషన్ దుకాణాల వద్దకు వెళ్లి ప్రజలు రేషన్ తెచ్చుకోవడం శుభ పరిణామం అన్నారు. గత ప్రభుత్వం రేషన్ వాహనాల కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసిందని విమర్శించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మునపటి లాగానే రేషన్ దుకాణాల వద్ద సరుకులు పంపిణీ చేసేందుకు సిద్ధమైందని తెలిపారు. ఈ విషయం నుంచి ప్రజల నుండి కూడా సానుకూలంగా స్పందన వస్తుందని తెలిపారు. డీలర్ల వద్దనే రేషన్ సరుకులు తీసుకునే పద్ధతి కొనసాగించడం హర్ష నియం అన్నారు. ఈ కార్యక్రమంలో చింతల వెంకటేశ్వర్లు, ప్రసాద్, తదితరులు ఉన్నారు.

జీడి నెల్లూరు ని అభివృద్ధి చేసుకుందాం

...భీమినేని చిట్టిబాబు నాయుడు.రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి.

విశాలాంధ్ర–వెదురుకుప్పం: జీడి నెల్లూరు నియోజకవర్గాన్ని సమన్వయం గా అభివృద్ధి చేసుకుందామని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, తిరుపతి నియోజకవర్గ పరిశీలకులు భీమినేని చిట్టిబాబు నాయుడు అన్నారు. బుధవారం శ్రీరంగరాజపురం మండల కేంద్రంలో ఓ ప్రయివేటు కల్యాణ మండపం లో ఏర్పాటు చేసిన మినీ మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ సమస్యలను ఎమ్మెల్యే డా థామస్ ద్వారా అధిష్ఠానానికి ప్రతిపాదించి జీడి నెల్లూరును అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. గతంలో స్థానికంగా టీడీపీ నుంచి ఎమ్మెల్యేలు లేకపోవడం తో సుమారు 3 దశాబ్దాలుగా అభివృద్ధి లో వెనుకబడి ఉన్నామని తెలిపారు. ఈ క్రమంలో ప్రధానంగా రహదారులు సౌకర్యవంతంగా లేకపోడం తో అభివృద్ధి జరగలేదన్నారు. కాగా పచ్చికాపల్లం నుంచి కార్వేటినగరం, కొత్తపల్లి మిట్ట, దేవలంపేట వయా పచ్చికాపల్లం వరకు డబుల్ రోడ్డునిర్మాణం చేపట్టాలని అలాగే పాఠశాలల అభివృద్ధి పనులు చెయ్యాలని అన్నారు. అలాగే వైద్యం సంభందించి 24 గంటలు పీహెచ్సి లో వైద్యులు అందుబాటులో ఉండేలా చూడాలని గ్రామీణ ప్రజానీకానికి మెరుగైన వైద్యం అందించాలని ప్రతిపాదనలు చేశారు. అలాగే చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలని అన్నారు. వెదురుకుప్పం, కార్వేటినగరం మండలాల్ని తిరుపతి జిల్లాలో కలిపుతామని ఎన్నికల ముందు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలని ఎమ్మెల్యే డా థామస్ ఆధ్వర్యంలో సాధించుకోవాలని ప్రతిపాదనలు చేశారు. అనంతరం మినీ మహానాడు లో ప్రవేశ పెట్టిన తీర్మానాలను ఏకగ్రీవం గా సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి తెలుగు తమ్ముళ్లు పాల్గొన్నారు.

నేడు జిల్లాకు రానున్న కుంకీ ఏనుగులు

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలో కౌండిన్య అభయారణంలో ఏనుగు సమస్య నివారణ కోసం కర్ణాటక నుంచి ప్రత్యేక శిక్షణ పొందిన 6 కుంకీ ఏనుగులు గురువారం జిల్లాకు రానున్నాయి. కూటమి ప్రభుత్వం కుంకీ ఏనుగుల కోసం కర్ణాటక ప్రభుత్వంతో ఇటీవల ఎం ఓ యు చేసుకుంది. ఇందులో భాగంగా బుధవారం బెంగళూరులో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఏనుగులు అప్పగింత కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలో అనే సంవత్సరాలుగా అటవీ సరిహద్దు ప్రాంతాల్లో ఏనుగుల దాడుల పరంపర కొనసాగుతుంది. ఏనుగుల దాడుల్లో అనేకమంది రైతులు మృతి చెందడంతో పాటు, భారీగా పంటలకు నష్టం కలుగుతుంది. దీనిని నివారించడానికి కుంకి ఏనుగులతోనే సాధ్యమవుతుంది కూటమి ప్రభుత్వం భావించింది. దీంతో పలమనేరు వద్ద ఏర్పాటుచేసిన క్యాంపుకు ఏనుగులను తరలించనున్నారు. ఇందుకోసం అటవీశాఖ ప్రత్యేక ఏర్పాటు చేపట్టింది. ఈ కుంకి ఏనుగుల ద్వారా ఏనుగుల దాడులను కట్టడి చేయాలని అధికారులు నిర్ణయించారు. ఏనుగులు గురువారం ప్రాంతానికి క్యాంపుకు వచ్చే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-తిరుమల: టిటిడిలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాలలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. ఇప్పటికే ఆయా ఆలయాలలో ఏర్పాట్లు పూర్తి చేశారు. శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా ఎదురు ఆంజనేయ స్వామి ఆలయం, జీటీ ఆలయం ఎదురుగా, మఠం ఆంజనేయ స్వామి ఆలయం, గాంధీ రోడ్ , అభయ ఆంజనేయ స్వామి ఆలయం, ఓల్డ్ హుజూర్ ఆఫీస్ వద్ద, శ్రీ భక్త ఆంజనేయ స్వామివారి ఆలయం, అలిపిరి శ్రీపాదాల మండపం వద్ద. కపిలతీర్థం శ్రీ కపిలేశ్వర స్వామి వారి ఆలయం పరిధిలో శ్రీ అభయ హస్త ఆంజనేయ స్వామి వారి ఆలయం, ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంకు ఎదురుగా ఉన్న శ్రీ సంజీవరాయ స్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి.

హిమయత్ నగర్ ఎస్వీ ఆలయం వార్షిక

బ్రహ్మోత్సవాల గోడ పత్రికలను ఆవిష్కరించిన టిటిడి చైర్మెన్

విశాలాంధ్ర-తిరుమల: హైదరాబాద్ హిమయత్ నగర్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం 20వ వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను, గోడ పత్రికలను టిటిడి చైర్మెన్ బీఆర్ నాయుడు ఆవిష్కరించారు. తిరుమలలోని టిటిడి చైర్మెన్ ఛాంబర్ లో బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిటిడి చైర్మెన్ మాట్లాడుతూ హైదరాబాద్ హిమయత్ నగర్ లోని ఎస్వీ ఆలయంలో జూన్ 03వ తేదీ నుండి 07వ తేదీ వరకు జరుగనున్నాయన్నారు. వేసవి నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లు, తాగునీరు, ఆకర్షణీయంగా విద్యుత్ అలంకరణలు తదితర ఏర్పాట్లను అధికారులు సమిష్టిగా, సమన్వయంతో చేపట్టాలని సూచించారు. జూన్ 2వ తేదీ సాయంత్రం 06 గం.ల నుండి రాత్రి 9.00 గం.ల వరకు బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరుగనుంది. జూన్ 3వ తేదీ ఉదయం 06.30 గం.ల నుండి 8.45 గం.ల వరకు మిథున లగ్నంలో ధ్వజారోహణం జరుగనుంది.వాహన సేవల వివరాలు జూన్ 03వ తేదీన ఉదయం 10 - 11 గం.ల వరకు శేష వాహనం, రాత్రి 08.00 - 09.00 గం.ల వరకు హనుమంత వాహనంజూన్ 04వ తేదీన ఉదయం 8.30 గం.లకు సూర్యప్రభ వాహనం, రాత్రి 08 గం.లకు చంద్రప్రభ వాహనంజూన్ 05వ తేదీ ఉ. 8.30 గం.లకు గజ వాహనం, ఉదయం 10.30 గం.లకు శ్రీవారి శాంతి కళ్యాణం, రాత్రి 08 గం.లకు గరుడ వాహనంజూన్ 06వ తేదీ ఉ. 08.30 గం.లకు రథోత్సవం, రాత్రి 08 గం.లకు అశ్వ వాహనం జూన్ 07వ తేదీ ఉదయం 11.30 గం.లకు చక్రస్నానం, సాయంత్రం 06 గం.లకు పుష్పయాగం, రాత్రి 09 గం.లకు ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఈ సందర్భంగా ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం అన్నప్రసాద వితరణ జరుగనుంది.ఈ కార్యక్రమంలో టెంపుల్ ఏఈవో శ్రీ యు. రమేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

జిల్లా మహానాడును విజయవంతం చేయాలి:ఎంపి

విశాలాంధ్ర- చిత్తూరు: చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం జగనన్న టిడిపి పార్లమెంట్ జిల్లా స్థాయి మహానాడును విజయవంతం చేయాలని చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాద్ రావు పిలుపునిచ్చారు. జి దీనికి సంబంధించిబుధవారం చిత్తూరు జిల్లా టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు సి.ఆర్ రాజన్, టీడీపీ పార్లమెంటరీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు,చూడా ఛైర్పర్సన్ కఠారి హేమలత జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిట్టి బాబు నాయుడు, పార్టీ కార్యాలయం కార్యదర్శి మోహన్ రాజ్ పార్టీ సీనియర్ నేతలు చంద్ర ప్రకాష్ తదితరులు సమావేశమై.., మహానాడు నిర్వహణ పై చర్చించారు. అదే సమయంలో కడప వేదికగా జరుగనున్న మహానాడు మహాసభలను విజయవంతం చేసే అంశాల పై సుదీర్ఘంగా సమీక్షించారు. చిత్తూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగే మహానాడులో తీసుకున్న నిర్ణయాలు తీర్మానాలను తెలుగుదేశం పార్టీ అధిష్ఠానానికి నివేదించే విషయాన్ని కూడా ఈ సందర్భంగా చర్చించుకున్నారు. పార్టీ శ్రేణులంతా ఐక్యమత్యంగా పనిచేసి చిత్తూరు టిడిపి కార్యాలయంలో తలపెట్టిన పార్లమెంటు స్థాయి మహానాడు సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇదే స్ఫూర్తితో కడపలో జరిగే మహానాడును కూడా విజయవంతం చేయడంలో చిత్తూరు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కీలక భూమిక పోషించాలని సూచించారు.

యువతను భక్తి మార్గం వైపు నడిపించేలా

కార్యక్రమాలను రూపొందించాలి : టిటిడి ఈవో

విశాలాంధ్ర-తిరుపతి: నవతరాన్ని భక్తి మార్గం వైపు నడిపించేలా, సనాతన ధర్మాన్ని విస్తృతంగా ప్రచారం కల్పించేలా ఎస్వీబీసీలో కార్యక్రమాలు రూపొందించాలని టిటిడి ఈవో శ్రీ జె. శ్యామల రావు అధికారులను ఆదేశించారు. తిరుపతిలోని పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్ లో బుధవారం ఎస్వీబీసీ అధికారులతో ఈవో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ తిరుమల ప్రాముఖ్యత, వైష్ణవ సాంప్రదాయాలు, పచ్చదనం, దాససాహిత్యం, టిటిడి భక్తులకు అందిస్తున్న సేవలు, సనాతన ధర్మ మూలాలను పిల్లలకు తెలిపేలా, టిటిడి ప్రచురించిన ప్రముఖ పుస్తకాల సారాంశాన్ని, స్ఫూర్తిదాయక కథలను నవతరానికి తెలియజేసేలా, భజన సంప్రదాయాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేలా కార్యక్రమాలను రూపొందించాలని ఆయన సూచించారు. తెలుగు, హిందీ, తమిళం, కన్నడం బాషలలో ఎస్వీబీసీ కార్యక్రమాలను రూపొందించి భక్తులకు అందిస్తోందని, నాలుగు భాషలలో వినూత్నంగా, సృజనాత్మక కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. మరింత నాణ్యంగా ప్రసారాలు అందించాలన్నారు. ఇప్పటికే ప్రసారం అవుతున్న కార్యక్రమాలపై విశ్లేషణ చేసుకుని, యువతను, మధ్య వయస్కుల వారిని, వృద్ధులను ఆకట్టుకునేలా సరికొత్త కార్యక్రమాలను రూపొందించాలన్నారు. కార్యక్రమాల కల్పనలో నిపుణుల సలహాలను తీసుకోవాలని సూచించారు. తిరుమల, స్థానిక ఆలయాలలో సేవలు, కైంకర్యాలు, ప్రత్యేక కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు ముందస్తుగా ప్రోమోలను ప్రసారం చేయాలన్నారు. ప్రసార భారతిలో వేవ్స్ లో ప్లేస్ మెంట్ తీసుకుని నాలుగు ఛానళ్ల ప్రత్యక్ష కార్యక్రమాలను ప్రసారం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్వీబీసీ, యూట్యూబ్, ఆన్ లైన్ రేడియో ద్వారా భక్తులకు ఎప్పటికప్పుడు సమాచారంతో పాటు స్వామి కైంకర్యాలు, సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలను అందించాలన్నారు. ఎస్వీబీసీ ఛానల్స్ లలో హెచ్.డి క్వాలిటీతో ప్రసారం చేసేందుకు వీలుగా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్చువల్ గా అడిషనల్ ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వి. వీరబ్రహ్మం, ఎస్వీబీసీ ఓఎస్ డి కె. పద్మావతి, ఎస్వీబీసీలోని వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

టిటిడిలో ఆన్ లైన్ లో వాచీల ఈ - వేలం

విశాలాంధ్ర-తిరుపతి: తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాలకు భక్తులు కానుకగా సమర్పించిన ఉపయోగించిన / పాక్షికంగా దెబ్బతిన్న 62 లాట్ల వాచీలు జూన్ 02వ తేదీ నుండి 03వ తేదీ వరకు టిటిడిలో ఆన్ లైన్ ద్వారా ఈ - వేలం వేయనున్నారు. వీటిలో టైటాన్, సిటిజెన్, సొనాటా, రాగ, టైమ్స్ వన్, టైమ్స్, టైమెక్స్ తదితర స్మార్ట్ వాచీలు 25106, 25107, 25108, 25109 ద్వారా ఈ - వేలం వేయనున్నారు.ఆసక్తి కల్గిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ - కొనుగోలు పోర్టల్ లో రిజిస్టర్ అయిన బిడ్డర్లు వాచీల వేలంలో పాల్గొనటానికి అర్హులు. ఇతర వివరాలకు స్థానిక జనరల్ మేనేజర్ (వేలములు) / ఏఈవో (వేలములు), టిటిడి, హరేకృష్ణ మార్గ్, తిరుపతిలో https://konugolu.ap.gov.in లేదా www.tirumala.org లేదా ఫోన్ నెంబర్ 0877 - 2264429 ద్వారా సంప్రదించాలన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

ఎంప్లాయిస్ సంగ్ ఆల్ ఇండియా జనరల్ సెక్రెటరీ మర్రి రాఘవయ్య.

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంగ్ విజయవాడ డివిజన్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంప్లాయిస్ సంగ్ ఆల్ ఇండియా జనరల్ సెక్రెటరీ మర్రి రాఘవయ్య హాజరయ్యారు ఉదయం నుండి పలువురు అధికారులు కార్మికులు తో మర్రి రాఘవయ్య పలు అంశాలపై చర్చించారు ఉద్యోగ కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ కౌన్సిల్ సమావేశంలో కార్మికులు ఉద్యోగులు పలు సమస్యలు తెలియజేశారని విజయవాడ డివిజన్ లో గూడూరు జంక్షన్ కు ఎంతో గుర్తింపు ఉందని అన్నారు. నూతనంగా రైల్వే లైన్ నిర్మించడం కొత్త రైల్వే స్టేషన్ లు ఏర్పాటు అయ్యాయని తగినంత సిబ్బంది లేని కారణంగా ఉన్నవారికి పని ఒత్తిడి ఎక్కువగా ఉందని అన్నారు. పాత పెన్షన్ విధానాన్ని తీసుకొచ్చేందుకు త్వరలో అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అవసరమైతే పోరాటానికి సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. వందే భారత్ రైళ్లకు గూడూరులో స్టాపింగ్ ఇప్పించేలా అధికారులతో చర్చిస్తామని అన్నారు. ఈ సమావేశంలో నాగేంద్రబాబు, ఆమంచి వెంకటేశ్వర్లు, నాగరాజు, వెంకటేశ్వరరావు ,పలువురు ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.

మైనారిటీ కార్పోరేషన్ సబ్సిడీ రుణాలకు

దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర - చిత్తూరు: మైనారిటీ ఫైనాన్సు కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలకు ఔత్సాహికులు ఈ నెల 25 లోపు దరఖాస్తులు చేసుకోవాలని ఎపీడీవో ఈశ్వరన్ తెలిపారు. మైనారిటీలకు రూ, లక్ష నుండి రూ, 8 లక్షల వరకు అలానే క్రిస్టియన్ మైనారిటీలకు రూ, లక్ష నుంచి రూ, 5 లక్షల వరకు రుణాలను అందిస్తున్నట్లు తెలిపారు.

తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డికి

తుమ్మలగుంట నుంచి సంఘీభావ ర్యాలీ



విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలంలోని తుమ్మలగుంట గ్రామం నుంచి తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డికి బుధవారం ఘన స్వాగతం లభించింది.ఆయన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పెద్దఎత్తున గ్రామస్తులు,తెలుగుదేశం కుటుంబ సభ్యులు భారీ ర్యాలీగా తరలివెళ్లారు.ఈ ర్యాలీని టీడీపీ నాయకుడు దొడ్ల కరుణాకర్ తదితరులు వున్నారు.

రాజీవ్ గాంధీ గొప్ప దార్శనికుడు

విశాలాంధ్ర-వేంపల్లి: కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షుడు, మాజీ భారత ప్రధాని,భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ గొప్ప దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసిరెడ్డి కీర్తించారు. బుధవారం వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ 1985 నుంచి 1991 వరకు 6 సంవత్సరాల పాటు ఏఐసీసీ అధ్యక్షులుగా,1984 నుంచి 1989 వరకు 5 ఏళ్ల పాటు భారత ప్రధానిగా అటు కాంగ్రెస్ పార్టీకి, ఇటు దేశానికి రాజీవ్ ఎనలేని సేవ చేశారన్నారు. జాతి నిర్మాణం లో యువతకు ఎక్కువ ప్రాధాన్యత కల్పించాలన్న ఉద్దేశంతో ఓటు కనిష్ట వయో పరిమితిని 21 ఏండ్ల నుంచి 28 ఏండ్లకు తగ్గించిన యువత పక్షపాతి రాజీవ్ అన్నారు. స్థానిక సంస్థల లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించి మహిళా సాధికారితకు కృషి చేసిన మహిళా పక్షపాతి అన్నారు. 73,74 రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థల కు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించి పూజ్య బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి బాటలు వేసిన దార్శనికుడు రాజీవ్ అని తులసి రెడ్డి కీర్తించారు. దేశంలో ఎలెక్ట్రానిక్ , సమాచార విప్లవానికి ఆద్యుడు రాజీవ్ గాంధీ అనిఅన్నారు. 1991 మే 21 న తమిళనాడు లోని శ్రీ పెరంబదూర్ వద్ద ఉగ్రవాదుల దురాగతానికి రాజీవ్ గాంధీ బలై పోయారని, అందుకే మే 21 ని ఉగ్రవాద వ్యతిరేక దినంగా జరుపుకుంటున్నామని తులసి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామ కృష్ణ, వేముల మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్, పెండ్లి మర్రి మండల శాఖ అధ్యక్షుడు మహబూబ్ బాషా, చక్రాయపేట మండల శాఖ అధ్యక్షుడు రామాంజనేయ రెడ్డి, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,నాగరాజు, రమణ, వినయ్, బద్రి, వేమయ్య,వేమా రాజా, మదార్,రవి, సాయి, చందు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక చొరవ చూపాలి: ఎంపీపీ

విశాలాంధ్ర- పులివెందుల: మండల పరిధిలోని అన్ని గ్రామాలల్లో పారిశుధ్యంపై ప్రత్యేక చొరవ చూపాలని వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి అధికారులకు సూచించారు. వేముల మండల పరిషత్ సభాభవనంలో బుధవారం ఆమె అధ్యక్షతన ఎంపీడీవో రాధాకృష్ణవేణి మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఇప్పుడిప్పుడే వర్షాలు పడుతున్నాయన్నారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతంలో వివిధ రోగాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. జెడ్పీటీసీ, ఎంపీపీ నిధులతో మండల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే మండలంలో జరిగిన అభివృద్ధి వివరాలను ఆయాశాఖల అధికారులు వివరించారు. సమావేశంలో మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రుణాలను క్రమబద్దీకరించాలి: ఎంపీ అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: ఒక్క రూపాయి భారం పడకుండా పంట రుణాలను క్రమబద్దీకరించాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి బ్యాంక్ అధికారులకు సూచించారు. స్థానిక ఎస్‌బిఐలో బుధవారం పంట రుణాల రెన్యువల్స్ విషయమై ఆయన బ్యాంక్ మేనేజరుతో చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది రైతుల పంట రుణాలు క్రమబద్దీకరించే సమయంలో డబ్బులు చెల్లించినా బ్యాంక్ అధికారులు రెన్యువల్ చేయలేదన్నారు. బ్యాంక్ అధికారుల ఒత్తిడం రైతులపై నెట్టకూడదన్నారు. ఈ విషయమై ఆయన కడప రీజినల్ మేనేజరుతో ఫోన్ ద్వారా చర్చించారు. పంట రుణాల క్రమబద్దీకరణ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టొద్దని, రూపాయి కూడా భారం పడకుండా పంట రుణాలను క్రమబద్దీకరించాలని ఆయన సూచించారు. అలాగే రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్, ఆర్బీఐ మార్గదర్శకాల ప్రకారం రుణాలను పెంచి చేయవలసిందిగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సూచించారు..

అభివృద్ధి పథంలో తీరప్రాంతం - గంజాయి మత్తులో యువత

సప్లై ఛానల్స్ ఏర్పడ్డాయా ??? నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో రావలసిందేనా ?

విశాలాంధ్ర-చిల్లకూరు: క్రిష్ణాపట్నం పోర్టు వచ్చిన తరువాత తీరప్రాంతం రూపురేఖలు మారిపోయాయి. పరిశ్రమలు వచ్చాయి , ఉత్తరభారతదేశం మూలాలు ఉన్నవారు ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉండటంతో భారీగానే పనులలో చేరిపోయారు. అక్కడి సంస్కృతి ఇక్కడ కూడా క్రమేణా వ్యాప్తి చెందుతున్న ఆనవాళ్లు కనపడుతూనే ఉన్నాయి. బీహార్ మరియు ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల వారు దండిగా కనపడుతున్నారు. నేరాలు పెరుగుతున్నాయి. హత్యలు గూడూరు-చిల్లకూరు, నెల్లూరు నగరంలో బాగా పెరిగినట్లు నేరగణాంకాలు చెపుతున్నాయి. మద్యం మరియు బెల్ట్ దుకాణాలు ఉన్నాయా అన్న ప్రశ్నకు అసలు లేనేలేవు అని భాధ్యులైన అధికారులు సమాధానం ఇస్తారు. ఇప్పుడు జరుగుతున్న సంఘటనలు బాగా క్షుణ్ణంగా పరిశీలిస్తే మద్యం ఇచ్చే మత్తు కంటే అదిక మోతాదులో మత్తుకు యువత అలవాటు పడ్డారా లేక బానిసలుగా మారారా అంటే అవునని చెప్పక పోయినా కాదు అని చెప్పలేని పరిస్థితి ఉండటం గమనార్హం. ఏజెన్సీ ఏరియా నుండి గంజాయి రవాణా జరుగుతుంది అని విలేకరులకు , రవాణాదారులకు , పోలీసువారికి , అరికట్టేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక అధికారులకు బాగా తెలుసు. బూదనం టోల్ ప్లాజా దగ్గర నిత్యం లేక అప్పుడప్పుడూ జరిగే అకస్మిక తనిఖీల్లో బాగా పట్టుబడుతున్న గంజాయి అక్రమ రవాణా విషయంలో , ఆ శాఖ వారు గత 20 సంవత్సరాల కాలంలో ఏ ఒక్కసారి చిల్లకూరు లో పత్రికా విలేకరుల సమావేశం పెట్టలేదు , వివరాలు తెలపలేదు. ఎంత పట్టుకుని, ఎంత చూపిస్తారు? అసలు వ్యక్తులు ఎవరూ అంతా వారికే తెలుసు. వాళ్ళు చిల్లకూరు స్థానిక విలేకరులకు మాత్రం తెలపింది లేదు. మరి తీరప్రాంతం గ్రామాలకు గంజాయి ఎలా చేరుతుంది? యువత కు ఎవరు చేరవేస్తున్నారు. హత్యలు జరిగినా మూలాలలోకి వెళ్లిన విషయం తెలీడం లేదు. నాంచారమ్మ పేటలో చంద్రబాబు నాయుడు అదికారంలోకి వచ్చిన కొత్తలో జరిగిన హత్యకు మూల సూత్రదారి ఇప్పటికీ పోలీసువారికి చిక్కలేదు. తిరుపతి జిల్లా అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి ప్రత్యక్ష పర్యవేక్షణలో విచారణ చేపట్టారు. అయినా , ఆయనను అడిగితే ఇచ్చిన సమాధానం త్రుటిలో పోలీసులు వలలో నుంచి తప్పించుకున్నారు అని. క్రిస్-సిటీ , పోర్టు, థర్మల్ విద్యుత్ పరిశ్రమలు , మేనకూరు సెజ్ , పామాయిల్ పరిశ్రమలు. అసలు ప్రభుత్వ నిఘా ఉందా? అసలు ఈ సంవత్సరం కాలం , కొత్త ప్రభుత్వం కొలువు తీరిన కాలవ్యవధిలో ఏ ఏ చర్యలు తీసుకున్నారు , తీసుకోవాలి లేక తీసుకో పోతున్నారు అన్నది మాత్రం అధికారులకు తెలుసు. పబ్లిక్ లేదా ప్రజల సహకారం తీసుకోవాలని ఉందా ఉంటే ఆ దిశగా అడుగులు వేయాలని ప్రజలు ఆశిస్తున్నారు.

పిచ్చమ్మ ఇంటిని కూల్చినవారిని కఠినంగా శిక్షించాలి

కడప తహసిల్దార్ కు బాధితులతో కలిసి విన్నవించిన సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకట శివ

విశాలాంధ్ర-కడప రూరల్ : నాలుగేళ్ల కిందట నాలుగు లక్షల రూపాయల అప్పు తీసుకున్న పాపానికి వడ్డీల మీద వడ్డీలు వేసి ఫోర్జరీ డాక్యుమెంట్లు తో పన్నులు, కరెంట్ బిల్లు మార్చుకొని శివానందపురం పిచ్చమ్మ ఇంట్లో సామాన్లను కాజేసి, ఇంటిని జెసిబితో కూల్చివేసి నేలమట్టం చేసిన బాల గురవయ్య తదితరులపై కఠిన చర్యలు చేపట్టాలని, నిరాశ్రయులైన వృద్ధురాలు పిచ్చమ్మ కుటుంబాన్ని సత్వరమే ఆదుకోవాలని సిపిఐ నగర కార్యదర్శి యన్.వెంకట శివ డిమాండ్ చేశారు. బుధవారం కడప తాహసిల్దార్ నారాయణ రెడ్డికి నిరాశ్రయులు,బాధితురాలు పిచ్చమ్మ, కూతురువెంకటసుబ్బమ్మ, కుమారుడు వెంకటసుబ్బయ్య, లతో కలిసి సిపిఐ నాయకులు వెంకట శివ, భాగ్యలక్ష్మి లు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వెంకట శివ మాట్లాడుతూ కడప మండల పరిధి, 15 వ డివిజన్లోని శివానందపురంలో భూమన పిచ్చమ్మ పై దాడి చేసి నివాసముంటున్న ఇంటిని బుధవారం ఉదయం అర్ధాంతరంగా కాల్ మనీ వడ్డీ వ్యాపారస్తులు బాల గురవయ్య తదితరులు జెసిబి తో కూల్చివేసి ఇంటిని నేలమట్టం చేయడం దుర్మార్గకరమన్నారు. దళిత వృద్ధురాలు పిచ్చమ్మ కుటుంబం ఇందిరమ్మ ప్రభుత్వ హాయంలో ఇచ్చిన ఐదు సెంట్ల స్థలంలో ఇల్లు నిర్మించుకొని జీవనం కొనసాగిస్తు మనమరాలి పెళ్లి కోసం నాలుగేళ్ల కిందట నాలుగు లక్షలు అప్పు చేసి అక్రమార్కుల చేతిలో నిట్ట నిలువునా మోసపోయారన్నారు. శివానంద పురానికే చెందిన బాల గురవయ్య వారి కుమారులు తరచుగా పిచ్చమ్మ ఇంటికి వస్తూ ఇంటి డాక్యుమెంట్లు, ఆధార్ కార్డు ,రేషన్ కార్డులతో సహా వారి డాక్యుమెంట్లను కాజేసి పిచ్చమ్మ కుటుంబానికే తెలియకుండా ఫోర్జరీ సంతకాలతో రిజిస్ట్రేషన్ చేసుకుని మున్సిపల్ ఇంటి పన్ను లను కరెంట్ బిల్లును మార్చుకొని ఐదు సెంట్ల ఆస్తిని మొత్తం కాజేయాలని కుట్ర పడటం దారుణమన్నారు. ఈనెల 18న ఆదివారం దాదాపు పదిమంది పిచ్చి మా ఇంటి పై దాడి చేసి ఇంట్లో టీవీ ని పగలగొట్టి, కూతురు వెంకటసుబ్బమ్మ మొబైల్ ఫోన్ (సెల్లు)ను పగలగొట్టి ఇంట్లో సామాన్లు అన్నిటిని లగేజీ ఆటలో తరలించకపోయి ఆ సామాన్లు అన్నిటినీ కాజేశారన్నారు. ఇంటికి బీగమేసినప్పటికీ వృద్ధురాలు పిచ్చమ్మ వారి కూతురు పెరలసిస్ పేషెంట్ వెంకట సుబ్బమ్మ ఇంటి వద్ద ఎండలో వానలో తిని తినక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ పోలీసులు, ప్రభుత్వం న్యాయం చేస్తారని ఎదురు చూశారన్నారు. సోమవారం కడప ఎస్పీ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీ ఇచ్చినప్పటికీ మూడు రోజులుగా న్యాయం జరగకపోగా బుధవారం పొద్దున్నే 8 గంటల ప్రాంతంలో పిచ్చమ్మ పై దాడి చేసి జెసిబి తో ఇంటిని నేలమట్టం చేయడం దుర్మార్గం దారుణమన్నారు. అర్ధరాంతరంగా నిలువ నీడ కోల్పోయిన దళిత వృద్ధురాలు పిచ్చమ్మ కుటుంబానికి వెంటనే న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పిచ్చమ్మ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు ఆ కుటుంబం కడప తాహసిల్దార్ కార్యాలయ వరండాలో, ప్రాంగణంలోనే ఉంటారన్నారు. ఈ అమానుష ఘటనపై నిందితులను కఠినంగా శిక్షించి బాధితులను ఆదుకోవాలని, లేకపోతే ఆందోళన చేపడుతామన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-పులివెందుల: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉప ఆరోగ్య శాఖ అధికారి ఖాజామొయిద్దీన్ పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని హెల్త్ సెంటర్లో వైద్యులు స్నేహ ప్రత్యూష, శాంత కుమార్, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్యలతో ఆయన సమావేశమయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమావేశం ప్రస్తుతం వర్షాలు పడుతున్నాయని కాబట్టి నీరు నిల్వలు ఉండే అవకాశం ఉందన్నారు. కాబట్టి దానివల్ల దోమలు వృద్ధి చెంది జ్వరాలు వచ్చే అవకాశం ఉందన్నారు. కాబట్టి ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు అందరూ జాగ్రత్తగా ఉండి ఫీవర్ సర్వేలు లార్వా సర్వేలు నిర్వహించి ఎక్కడైనా జ్వరాలు వచ్చినట్లయితే నాకు మరియు సబ్ యూనిట్ ఆఫీసర్ కు వైద్య సిబ్బంది తెలియజేయాలని వైద్యాధికారులకు డాక్టర్ ఖాజా మొద్దీన్ తెలియజేశారు. వర్షాకాలం మొదలు అవుతుంది కాబట్టి ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి అని, ఎవరికైనా జ్వరం ఉన్నట్లు అయితే దగ్గరిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు వచ్చి రక్తపరీక్షలు చేయించుకొని వ్యాది నిర్ధారణ చేయించుకొని చికిత్స చేయించుకోవాలని తెలిపారు.

రహదారి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టండి

అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: జిల్లాలో రహదారి భద్రత ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు సమన్వయంతో పక్కా ప్రణాళికతో కృషి చేయాలని, టూవీలర్ వాహనాల చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎస్.వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధన్ రాజు సంయుక్తంగా పేర్కొన్నారు. బుధవారం తిరుపతి కలెక్టరేట్ వీడియో కాన్ఫిరన్స్ హాలు నందు సమీక్ష సమేవేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాయుడుపేట-పూతలపట్టు జాతీయ రహదారిపై ఇప్పటివరకు జరిగిన ప్రమాదాలపై ఆడిట్ నిర్వహించాలని జాతీయ రహదారుల అధికారులను ఆదేశించారు. జిల్లాలో పోలీస్, రవాణా శాఖ సంయుక్తంగా నిర్వహించి గుర్తించిన 100 ప్రమాద బ్లాక్ స్పాట్స్ పై నివేదికను ఇవ్వాలని అధికారులను కోరారు. తిరుమల ఘాట్ రోడ్లపై ఫిట్నెస్ లేని వాహనాలను ఎటువంటి పరిస్థితుల్లో అనుమతించరాదని రవాణా శాఖ, పోలీస్ శాఖ వారిని ఆదేశించారు. అలాగే పూర్తిస్థాయిలో ఘాట్ రోడ్డును నాన్ స్టాప్ జోన్ గా పరిగణించేల చర్యలను తీసుకోవాలని టిటిడి విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులపై ప్రమాదాలు జరిగినప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ 1033 విధిగా అందరు ప్రయాణికులు వినియోగించేలా ఆ టోల్ ఫ్రీ నెంబర్ గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో హిట్ అండ్ రన్ ప్రమాదాలపై ఎప్పటికప్పుడు నివేదిక సమర్పించి తద్వారా బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఇస్తున్న ఇన్సూరెన్స్ సత్వరమే అందించాలని కలెక్టర్ తెలియజేశారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం తీవ్రంగా, దారికి విరుద్ధంగా (రాంగ్ డైరక్షన్ లో) వాహనాలను నడిపే వారిపై 2000 కేసులు రాసిన పోలీస్ అధికారులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గించాలని ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు జాతీయ రహదారులపై ప్రయాణం చేసేటప్పుడు అవగాహన లేకుండా డ్రైవింగ్ చేయడం వలన ప్రాణాలు కోల్పోటం జరుగుతుందని, మండల స్థాయి పోలీస్ అధికారులను ఉద్దేశించి నిత్యం గ్రామస్థాయి నుండి జాతీయ రహదారుల పైకి వెళ్లే ద్విచక్ర వాహనదారులందరికీ రహదారి భద్రత అవగాహన సదస్సు నిర్వహించాలని తద్వారా వారు ప్రమాదాల బారిన పడకుండా ఉండగలరని తెలిపారు. అలాగే పాఠశాల, కళాశాల బస్సులను క్రమం తప్పకుండా తనిఖీ వాహన డ్రైవర్లకు పలు శిక్షణ సదస్సులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రవాణా శాఖ వారిని తక్షణమే బ్రిత్ అనలేజర్, స్పీడ్ లేజర్ గన్స్ సమకూర్చుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి మురళి మోహన్, ఎస్ఈ, ఆర్అండ్బి మధుసూదన్ రెడ్డి, నెల్లూరు, తిరుపతి, చెన్నై ఎన్హెచ్ఏఐ పిడిలు ఎంకే చౌదరి, వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, డిఎంహెచ్వో బాలకృష్ణ నాయక్, తుడా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్ర, ఆర్అండ్ బి అధికారులు నేషనల్ హైవే సిబ్బంది టీటీడీ విజిలెన్స్ అధికారులు వే ఫౌండేషన్ సిబ్బంది జిల్లా అధికారులు పాల్గొన్నారు.

యస్వీయూలో 'యోగాంధ్ర-2025' ప్రచార బ్రోచర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న "యోగాంధ్ర-2025" ప్రచారానికి మద్దతుగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో చేతులు కలిపి విశ్వవి ద్యాలయ అధికారులు బ్రోచర్‌ను విడుదల చేశారు. 2025 జూన్ 21న విశాఖపట్నంలో జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ముందు సామూహిక భాగస్వామ్యాన్ని ప్రోత్సహిం చడానికి ఈ కార్యక్రమం రూపొందించారు. ఈ బ్రోచర్‌ను మధ్యాహ్నం 12.30 గంటలకు ఉపకులపతి ఆచార్య సిహెచ్. అప్పారావు ఛాంబర్‌లో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాప కుల సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా అనేది శారీరక వ్యాయామం కంటే ఎక్కువ - ఇది అంతర్గత సమతుల్యత, మానసిక దృఢత్వం, సమగ్ర శ్రేయస్సుకు మార్గం, ఆరోగ్యకరమైన, మేధోసమాజాన్ని నిర్మించాలనే ప్రభుత్వ దార్శనికతకు మద్దతు ఇవ్వడం మనకు గర్వకారణం అని వ్యాఖ్యానించారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ మానసిక, శారీరక ఆరోగ్యం అవస రమని, విశ్వవిద్యాలయం సమాజంలో ఇటువంటి పద్ధతులను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉందని అన్నారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో 2025 మే 22 నుండి జూన్ 21 వరకు "యోగా మాసం" జరుపుకుంటుందవి, ఈ సమయంలో రోజువారీ యోగా సెషన్‌లు ఉదయం 8:20 నుండి ఉదయం 9 గంటల వరకు అడ్మినిస్ట్రేటివ్ భవనం ముందువుంటాయని, బోధన, బోధనేతర సిబ్బందికి పాల్గొం టారని, శిక్షణ పొందిన యోగా బోధకుల మార్గదర్శకత్వంలో నిర్వహించబడే ఈ సెషన్‌లు విశ్వవిద్యాలయ ప్రాంగణంలో మానోప్రశాంతతను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నా యని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూసా సిఇఓ వంశీ రాయల్ బీ డీన్ ఆచార్య ఎన్.చంద్రాయుడుబీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య టి.దామోదరంబీ పరీక్షల డీన్ ఆచార్య ఎస్. కిషోర్‌బీ అసిస్టెంట్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ హరికృష్ణ యాదవ్‌బీకల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.వివేక్ పాల్గొన్నారు.

పలమనేరు టిటిడి గోశాలను పరిశీలించిన టిటిడి ఛైర్మన్

విశాలాంధ్ర-తిరుపతి: పలమనేరులోని టిటిడి గోశాలలో టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు బుధవారం ఆకస్మిక పరిశీలన చేపట్టారు. పలమనేరులో 450 ఎకరాలలో టిటిడి స్వదేశీ గో సంవర్ధ సంస్థ 500 గోవులతో గోశాల నడుస్తోంది. గోవుల సంరక్షణ సక్రమంగా లేకపోవడం, అపరిశుభ్రంగా పరిసరాలు ఉండ డంపై టిటిడి ఛైర్మెన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గోశాల రోజువారి నిర్వహణపై వారం రోజులలో నివేదిక సమర్పిం చాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గోశాలలోని గోవులకు టిటిడి ఛైర్మెన్ పశుగ్రాసం పెట్టారు. గోవులకు అందిస్తున్న దాణా, తాగునీరు, వైద్యం తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

శ్రీపద్మావతీ చిన్నపిల్లల హృదయాలయం నిర్వహణపై ఈవో సమీక్ష

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతిలోని శ్రీపద్మావతీ చిన్నపిల్లల హృదయాలయంలో చిన్న పిల్లల ఆరోగ్య సంరక్షణ, వైద్య సేవల దృష్ట్యా టిటిడిలో కొత్తగా ఓ ట్రస్ట్ ఏర్పాటుపై సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని టిటిడి ఈవో జె.శ్యామల రావు అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి నిర్వహణపై అధికారులతో ఆసుపత్రి సమావేశ మందిరంలో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, శ్రీ పద్మావతీ చిన్న పిల్లల హృదయాలయంలో ఇప్పటికే శ్రీ వేంకటేశ్వర ఆపన్న హృదయం స్కీం ఉందని, ఈ స్కీం క్రింద రూ. 1 లక్ష దాత విరాళం అందిస్తే నిరాదరణకు గురైన పేద వర్గాలకు చెందిన ఒక పిల్లవాడికి ఉచితంగా ఆపరేషన్ చేసే సదుపాయం ఉందన్నారు. టిటిడిలో ఇప్పటికే ఉన్న పలు ట్రస్ట్ తరహాలో నూతనంగా చిన్నపిల్లల వైద్య సేవల కోసం ప్రత్యేక ట్రస్ట్ ఏర్పాటుకు సంబంధించిన నియమ నిబంధనలపై నివేదిక తయారు చేయాలని అన్నారు. చిన్న పిల్లలను దైవ సమానులుగా భావించి, ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే పసి బిడ్డలకు చక్కటి వైద్య సేవలు అందిస్తున్నారని ఆయన అన్నారు. పిల్లలకు సంబంధించి గుండె చికిత్సలతో పాటు చిన్న పిల్లల గుండె సర్జరీల సంఖ్యను పెంచేందుకు అవసరమైన వైద్య పరికరాలు, మౌళిక సదుపాయాలు, అత్యవసర మందులు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. నూతన భవన నిర్మాణం తాజా పరిస్థితిపై ఆయన ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష చేసి తాజా పరిస్థితిపై నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అటు తర్వాత చిన్న పిల్లల ఐసియూ బ్లాక్, జనరల్ వార్డు, ఓపి బ్లాక్ లోని పిల్లలకు అందుతున్న వైద్యసేవలపై వైద్యులను, పిల్లల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా తల్లి తండ్రులు ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై తమ సంతృప్తిని ఈవోకు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో టిటిడి జేఈవో వి.వీరబ్రహ్మం, సిఈ టి.వి.సత్యనారాయణ, ఆసుపత్రి డైరెక్టర్ డా. ఎన్.శ్రీనాథ్ రెడ్డి, ఆర్ఎంవో డాక్టర్ భరత్, ఎస్.ఈలు వేంకటేశ్వర్లు, మనోహరం తదితర అధికారులు పాల్గొన్నారు.